నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

సోమవారం 4 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 4, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 8



గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డి

# కారు జోరు.. హస్తం హవా

## రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌దే పైచేయి

## వికారాబాద్ జిల్లాలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు

ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు

కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 5 సెగ్మెంట్లలో విజయం

వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచిన మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డి

అంబరాన్నంటిన గెలుపు సంబురాలు

లోపలి పేజీల్లో..

**అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి.** మొత్తం 12 అసెంబ్లీ స్థానాలకు గాను 7చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా.. 5 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి మరోసారి విజయఢంకా మోగించారు. ప్రతి ఎన్నికలోనూ విజయకేతనం ఎగరవేస్తున్న ఆమె ఐదోసారి కూడా ఘన విజయం సాధించారు. చేవెళ్ల అభ్యర్థి కాలె యాదయ్య, ఎల్బీనగర్ అభ్యర్థి దేవిరేని సుధీర్‌రెడ్డి, శేరిలింగంపల్లి అభ్యర్థి అరికెపూడి గాంధీ మరోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. అలాగే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ 2009, 2014, 2018తోపాటు ప్రస్తుతం మరోసారి విజయదుందుబి మోగించారు. ఇక ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, కల్వకుర్తి, కొడంగల్, వికారాబాద్, పరిగి, తాండూరులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మల్‌రెడ్డి రంగారెడ్డి, కె.శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, రేవంత్‌రెడ్డి, గడ్డం ప్రసాద్‌కుమార్, రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి విజయం సాధించారు.

-వికారాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ)



రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ విజయోత్సవం..



శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ..



విజయ చిహ్నం చూపిస్తున్న పరిగి, తాండూరు కాంగ్రెస్ అభ్యర్థులు రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి



గెలుపు ధ్రువీకరణ పత్రంతో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య



ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులతో కలిసి విజయోత్సవాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి